




# ఎంపీ వద్దిరాజుకు సత్కారం

## పలు శుభకార్యాలకు హాజరైన రాజ్యసభ సభ్యులు రవిచంద్ర



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు ప్రముఖులు సోమవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఎంపీ రవిచంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా తిరిగి నియమితులైన సందర్భంగా బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్ధార్ పుటం పురుషోత్తమ రావు, సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ మీసాల చంద్రయ్య,సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క, సంఘం కార్యనిర్వహాక కార్యదర్శి యాంజాల పద్మయ్య, రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్,సంఘం ప్రముఖులు ఎర్రా నాగేంద్రబాబు, ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు తదితరులు కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



### నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

నూతన వధూవరులు యశ్వంత్ - రజితలను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆశీర్వదించారు. గుండ్లపల్లి రామారావు -నిర్మల దంపతుల కనిష్ఠ కుమారుడు యశ్వంత్ పెళ్లి ఖమ్మం జిల్లా సత్తుపల్లి వాస్తవ్యులు చిన్నంశెట్టి రవి-ప్రమోదిని దంపతుల జేష్ఠ కుమార్తె రజితతో గత నెల 27వతేదీన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ నార్సింగిలోని ఏఎస్ క్లాసిక్ కన్వెన్షన్ హాలులో ఆదివారం రాత్రి విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు ఎంపీ రవిచంద్ర, ప్రముఖ న్యాయవాదులు చెరుకూరి శేషగిరిరావు, బర్మా చక్రపాణి, వ్యాపారవేత్త బోరిగం విజయ్ తదితర ప్రముఖులు హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులు యశ్వంత్ -రజితలకు తమ ఆశీస్సులు అందజేశారు. నూతన వధూవరుల తల్లితండ్రులు, వారి కుటుంబ సభ్యులకు ఎంపీ రవిచంద్ర తదితర ప్రముఖులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీకి ఘన స్వాగతం పలికారు.

### చిన్నారికి ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

చిన్నారి రామ్ అతర్వ్ మొదటి పుట్టినరోజు వేడుకలకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హాజరై తన ఆశీస్సులు అందజేశారు. శాసనమండలి సభ్యులు ఎల్.రమణ మనవడు రామ్ అతర్వ్ ఒకటవ పుట్టినరోజు వేడుకలు సికింద్రాబాద్ జేడీ కన్వెన్షన్ హాలులో ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి గొడిశెల రాజేశం గౌడ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి రామ్ అతర్వ్ కు తమ ఆశీస్సులు అందజేశారు. అభినందించారు.

# టీజీఓ అధ్యక్షులుగా

# కొంగర

## ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటేశ్వరరావు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

టీజీవో భవనంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం సాయంత్రం ఏదు గంటలకు జరిగింది.. ఈ కార్యక్రమానికి టీజీఓ కార్యదర్శి మోదుగు వేల్మాద్రి (ఎలక్షన్ ఆఫీసర్) అధ్యక్షులుగా వ్యవహరించడం జరిగింది. ఇప్పటివరకు ఖాళీగా ఉన్న అధ్యక్ష పోస్ట్ ని కొంగర వెంకటేశ్వర్లును కార్యవర్గ సభ్యులు చే ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అదేవిధంగా ఇప్పటివరకు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న మల్లెల రవీంద్ర ప్రసాద్ కీ ఖాళీగా ఉన్న అసోసియేట్ ప్రెసిడెంట్ పోస్ట్ ని కార్యవర్గ సభ్యులుచే ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అదేవిధంగా జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ ని రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగింది. ఖాళీ అయిన ట్రెజరర్ పోస్ట్ ని డాక్టర్



సూరంపల్లి రాంబాబు కి కార్యవర్గ సభ్యులు చే ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సభ్యులకు టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు మరియు టీజీఈజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ పుష్పరాజ్ ఎం సతీష్ తమ్మిశెట్టి శ్రీనివాస్ అరుణ కుమారి గోపాలకృష్ణ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ మాధవరావు కార్యదర్శి డాక్టర్ బి రవికుమార్ డాక్టర్ కే కిరణ్ కుమార్ డాక్టర్ బి శ్రీనివాస్ అదేవిధంగా అగ్రికల్చర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు భాస్కర్



వారి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు.

# జిల్లా కమలదళం

# సిద్ధం

## బీజేపీ టీం ను ప్రకటించిన బీజేపీ ఖమ్మం చీఫ్ నెల్లూరి

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ బలోపేతం, విస్తరణ లక్ష్యంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ప్రకటించారు. మొత్తం 20 మంది సభ్యులతో కూడిన ఈ బృందంలో యువతకు ప్రాధాన్యం ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసే క్రమంలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం, యువ నాయకత్వానికి ప్రాధాన్యం, అనుభవజ్ఞులకు బాధ్యతలు ఇచ్చేలా సమతుల్యత పాటించారు. ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు కార్యదర్శులు, అలాగే ఐటీ, సోషల్ మీడియా, మీడియా కన్వీనర్, కార్యాలయ కార్యదర్శి, కోశాధికారి వంటి బాధ్యతలతో సమగ్రమైన బృందం ప్రకటించారు.

ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ "పార్టీ అభివృద్ధి, ప్రజా సేవే మా ప్రధాన ధ్యేయం. ప్రతి కార్యకర్త, నాయకులు ప్రజల్లోకి వెళ్లి బీజేపీ సిద్ధాంతాలను విస్తరించాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలం మరింత పెరిగేలా అందరం కలసి కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు.

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం

1. జిల్లా ఉపాధ్యక్షుడు వీరవెల్లి రాజేష్
2. జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ మిశ్రా
3. జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ రవి రాథోడ్
4. జిల్లా ఉపాధ్యక్షుడు నకిరకంటి వీరభద్రం
5. జిల్లా ఉపాధ్యక్షుడు బట్టు వీరంరాజు
6. జిల్లా ఉపాధ్యక్షుడు బందారు నరేష్
7. జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు
8. జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ కుమార్
9. జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు
10. జిల్లా కార్యదర్శి పమ్మి అనిత
11. జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు
12. జిల్లా కార్యదర్శి తమ్మెర రాజిని రెడ్డి
13. జిల్లా కార్యదర్శి రామసెట్టి నాగేశ్వరరావు
14. జిల్లా కార్యదర్శి తొండేపు సాయి దేశ్వరరావు
15. జిల్లా కార్యదర్శి పల నాగ సురేందర్ రెడ్డి
16. కోశాధికారి కోనతం లక్ష్మీనారాయణ
17. మీడియా కన్వీనర్ నెల్లూరి బేసర్డి
18. సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కంధుల శ్రీకృష్ణ
19. ఐటీ ఇన్‌చార్జ్ బోయినపల్లి సురేష్
20. కార్యాలయ కార్యదర్శి నక్కల రవి గౌడ్



నూతనంగా నియమితులైన సభ్యులందరికీ పార్టీ నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పునాదులు గ్రామ స్థాయిలో మరింత బలపడేలా ఈ బృందం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.